క్లుప్తంగా

ఘనంగా ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు



క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడుతున్న ఎంఈవో

పాకాల : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం హెచ్‌ఎం రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఇందులో ఎంఈవోలు బాబ్జీ, లింగయ్య, లయన్స్‌క్లబ్ జిల్లా చైర్ పర్సన్ రామయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని, విద్యార్థులందరూ క్రీడల్లో రాణించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది

రామచంద్రాపురం: బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి తల్లీ పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేవతి తెలిపారు. పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా బుధవారం కుప్పంబాదూరు అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ చేశారు. ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజానికి తల్లి గర్భంలోనే పునాది వేయాల్సి ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కుప్పంబాదూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పూర్ణ మాట్లాడుతూ తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఏఎన్‌ఎం గిరిజమ్మ, అంగన్వాడీ సిబ్బంది మాలతి, శాంతి, కుప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌ఎస్‌టీసీతో ఉజ్వల భవిష్యత్తు



మాట్లాడుతున్న ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి

చంద్రగిరి: వలస కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్యనందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాన్ రెసిడెన్షియల్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్(ఎన్‌ఆర్‌ఎస్‌టీసీ)తో ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డితో కలిసి రాయలపురం పంచాయతీ వెంకటంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వలస కార్మికుల పిల్లల కోసం రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ సెంటర్‌లో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పిల్లల సంఖ్య పెరగడం సంతోషంగా ఉందన్నారు. ఎంఈవో లలిత కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎన్‌ఆర్‌ఎస్‌టీసీ కార్యక్రమానికి వెంకటంపేట పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. త్వరలోనే విద్యార్థులకు బ్యాంకు ఖాతాలు తెరిచి, అమ్మ ఒడి వర్తించేలా చర్యలు తీసుకుంటామన్నారు. నంతరం విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేసి, అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నిరంజన్, సర్పంచ్ వెంకటయ్య, ఎంఈవో–2 భాస్కర్ బాబు, కోఆప్షన్ సభ్యుడు ఔరంగజేబు, ఉప సర్పంచ్ సతీష్, సెక్రటరీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న పీడీ శ్రీనివాస ప్రసాద్

రామచంద్రాపురం: మండలంలోని గంగిరెడ్డిపల్లి పంచాయతీ పద్మవల్లిపురంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను బుధవారం డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీలకు రూ.272 కూలి గిట్టుబాటు అయ్యేలా కొలతలు ఇవ్వాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. ప్రతి కుటుంబమూ 100 రోజుల పనిని పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. పని ప్రదేశంలో ఫోటోలు తీసి ప్రతిరోజూ ఎన్‌ఎంఎస్‌ఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. అనంతరం కమ్మకండ్రిగలోని రైతు నాగరాజు మందడి సాగు చేసిన మునగ పంటను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో హంసవేణి, ఉపాధి సిబ్బంది మమత, వెంకట్రామయ్య, సుదర్శన్, రమేష్, ప్రవీణ్, ఆరోగ్య, నాగరాజు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు



లబ్ధిదారులకు పింఛను మంజూరు పత్రాలు అందజేస్తున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి తుడా : అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని తెలిపారు. ఇది పేదల ప్రభుత్వమని, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. వారు బుధవారం తిరుపతి నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో కొత్తగా మంజూరైన పింఛన్లు అందజేశారు. 27వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో మేయర్ శిరీష పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఈ డివిజన్‌లో 245 మందికి పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. కొత్తగా మంజూరైన 126 మందికి వృద్ధాప్య, 90 మందికి వితంతు, ఏడుగురికి ఒంటరి మహిళ, 21 మందికి వికలాంగ, ఒక కిడ్నీ పేషెంట్‌కు పింఛన్లు మంజూరైనట్టు వివరించారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి 38వ డివిజన్‌లో కార్పొరేటర్ నరేంద్రనాథ్, కోఆప్షన్ సభ్యులు ఇమామ్ సాహెబ్‌తో కలిసి నూతన పింఛన్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఈ పేదల ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ బలపరచాలని కోరారు. లేకుంటే చంద్రబాబు రాక్షస పాలన మళ్లీ చూడాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా 12, 13వ వార్డుల్లో కొత్తగా మంజూరైన పింఛన్లను ఆ వార్డు కార్పొరేటర్లు ఎస్‌కే బాబు, కోటూరు ఆంజనేయులు బుధవారం కెనడీ నగర్ సచివాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో భరణి యాదవ్, గీతా యాదవ్, చింత రమేష్, డివిజన్ కార్యదర్శి గోపాల్, వెల్ఫేర్ సెక్రటరీ నీలామణి, మునీశ్వరమ్మ, రాణెమ్మ, కోటూరు శశి, సచివాలయ సిబ్బంది, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న మేయర్ శిరీష



పింఛన్లు ఇస్తున్న కార్పొరేటర్లు ఎస్‌కే బాబు, ఆంజనేయులు



తిరుపతి రూరల్ వేదాంతపురంలో పింఛన్లు ఇస్తున్న సర్పంచ్ చెరుకుల జనార్ధన్‌యాదవ్



తిరుపతి మంగళంలో పింఛన్లు అందజేస్తున్న ఉపసర్పంచ్ అశోక్‌రెడ్డి, వార్డు మెంబర్లు

అర్హతే ప్రామాణికంగా కొత్త పింఛన్లు

తిరుపతి మంగళం: అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసిందని మంగళం సప్తగిరినగర్ పంచాయతీ ఉపసర్పంచ్ అశోక్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలో కొత్తగా మంజూరైన 25 మందికి బుధవారం పింఛన్లు అందజేశారు. ఇప్పటికే సప్తగిరినగర్ పంచాయతీలో 580 మందికి రూ.16.23 లక్షలు అందజేస్తున్నామని, కొత్తగా 25 మంది రూ.68 వేలు అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ అధ్యక్షుడు మహ్మద్ ఖాశీమ్, పంచాయతీ కార్యదర్శి విజయభాస్కర్, వార్డు మెంబర్లు మురుగ, మహేశ్వరరెడ్డి, పార్టీ నాయకులు మల్లెల నాగరాజు, భాస్కర్‌రెడ్డి, దేవరాజులు పాల్గొన్నారు.

తిరుపతి రూరల్‌లో..

తిరుపతి రూరల్: మండలంలో కొత్తగా 653 పింఛన్లు మంజూరయ్యాయి. వాటిని ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు లబ్ధిదారులకు అందజేస్తున్నారు. ఈ నెల 14వ తేదీ వరకు నూతన పింఛన్లు అందజేయనున్నట్టు రూరల్ ఎంపీడీవో వెంకటనారాయణ తెలిపారు.

వకుళమాత ఆలయ జీర్ణోద్ధరణ అద్భుతం

తిరుపతి రూరల్: చరిత్రలో మరపురాని విధంగా వకుళమాత ఆలయాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి అద్భుతంగా జీర్ణోద్ధరణ చేశారని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కొనియాడారు. ఆయన తుడా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి బుధవారం తిరుపతి రూరల్ మండలం వకుళపురంలోని వకుళమాతను దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ముందు ఉన్న 11వ శతాబ్దం నాటి శాసనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తిరుపతి రూరల్ వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, అరుణ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.



వకుళమాత సేవలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

జగనన్నతోనే మహిళా సాధికారత

తిరుపతి తుడా: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే మహిళా సాధికారత సాధ్యమని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. తిరుపతి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బుధవారం శ్రీ వెంకటేశ్వర మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జగనన్న రాజకీయంగా, సామాజికంగా మహిళలకు పెద్దపీట వేశారని తెలిపారు. నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 50 శాతం కట్టబెట్టారని, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్లలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి 60 శాతం వరకు మహిళలకు కార్పొరేటర్లుగా అవకాశం కల్పించారని వివరించారు. సెక్షన్ 22ఏ నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించడంతో వేలాదిమంది కుటుంబాల్లో ఆనందం చూశామన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లతో సుమారు 5 వేల ఎకరాల్లో తిరుపతి నగరం విస్తరించనుందన్నారు. యాత్రికుల తాకిడి వల్లే తిరుపతిపై ఒత్తిడి పెరుగుతోందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని నగర అభివృద్ధిలో టీటీడీని భాగస్వామ్యం చేస్తూ ఇటీవల తీర్మానం చేసి పంపించామన్నారు. కార్యక్రమంలో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్‌కే బాబు, కార్పొరేటర్ కోటూరు ఆంజనేయులు, మహిళా సమాఖ్య లీడర్లు సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

సౌకర్యవంతంగా పోలింగ్ స్టేషన్లు

తిరుపతి తుడా: ఓటర్లకు సౌకర్యవంతంగా పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని, వాటిని పరిశీలించి లోటుపాట్లపై పూర్తి నివేదిక ఇవ్వాలని తిరుపతి ఓటరు నమోదు అధికారి హరిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆమె బుధవారం తిరుపతి నియోజకవర్గ ఓటర్ల నమోదు అదనపు అధికారులు, మున్సిపల్ రెవెన్యూ అధికారులు, ఆర్ఐలతో ఓటరు నమోదు ప్రక్రియ, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో 109 ప్రాంతాల్లో 265 పోలింగ్ బూత్‌లు ఉన్నాయన్నారు. పోలింగ్ బూత్ భవనాల పటిష్టత, సౌకర్యాలు, పేర్ల మార్పు తదితర అంశాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఓటర్ల సంఖ్య 1400 దాటిన పోలింగ్ బూత్‌లను గుర్తించి, దగ్గర్లోని వేరే పోలింగ్ బూత్‌కు మార్చాలన్నారు. సమావేశంలో తిరుపతి నియోజకవర్గం ఓటర్ల నమోదు అదనపు అధికారులు డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, అర్బన్ తహసీల్దార్ వెంకటరమణ, మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, డీటీ జీవన్, ఆర్ఐలు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న హరిత

అనుప్పల్లిలో చెవిరెడ్డి హర్షిత్‌కు ఘన స్వాగతం

రామచంద్రాపురం: ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు హర్షిత్‌రెడ్డి బుధవారం అనుప్పల్లి గ్రామ పంచాయతీలో చేపట్టిన గడప గడపకూ మీ హర్షిత్ కార్యక్రమానికి ఘన స్వాగతం లభించింది. ఆయన అనుప్పల్లి, అనుప్పల్లి హరిజనవాడ, రేకలచేను, గడ్డకిందపల్లి, ఉప్పిలివంక, గోకులాపురం, పార్వతీపురం గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ క్రమంలోనే నెమళ్లగుంటపల్లి నుంచి అనుప్పల్లి వరకు యువతతో కలిసి బైక్ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఢిల్లీరాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్సీపురం ఇన్‌చార్జి గణపతి నాయుడు, సర్పంచి గోవర్ధన్, పంచాయతీ కన్వీనర్లు సతీష్‌రెడ్డి, కేశవులు రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు నిరంజన్‌రెడ్డి, యశ్వంత్ రెడ్డి, నాదముని, శేఖర్, శంకర్‌రెడ్డి, దేవరాజులురెడ్డి, పుష్పకాంత్‌రెడ్డి, మురళి, గురునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



యువతతో కలిసి బైక్ ర్యాలీ చేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

రాయితీలపై అవగాహన కల్పించండి

తిరుపతి అర్బన్: ప్రభుత్వం రైతులకు ఇస్తున్న రాయితీపై అవగాహన కల్పించాలని ఉద్యానశాఖ రాష్ట్ర సలహాదారు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం కరకంబాడి రోడ్డులోని ఉద్యాన శాఖ కార్యాలయాన్ని పరిశీలించారు. ఆయన వెంట వ్యవసాయ, ఉద్యాన, డ్రిప్ ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

విద్యార్థులకు అట్లాసుల వితరణ



విద్యార్థులతో ఎంఈవోలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, దాతలు

పాకాల : బీటీఏ రాష్ట్ర గౌరవ సలహాదారు గుండ్లపల్లి ఆంజనేయులు తన కుమార్తె భావన పుట్టినరోజు సందర్భంగా బుధవారం మొగరాల జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు అట్లాసులను వితరణ చేశారు. ఆయన మాట్లాడుతూ పిల్లలకు అట్లాసులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం ఉపాధ్యాయులు పుట్టిన రోజు జరుపుకుంటున్న భావనకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంఈవో–1 బాబ్జీ, ఎంఈవో–2 లింగయ్య, హెచ్‌ఎంలు సుమలత, నాగరాజు, ఉపాధ్యాయులు వెంకటస్వామి, దయానందనాయుడు, జ్యోతిప్రసాద్, విజయమోహన్‌రెడ్డెప్ప, జయబాల పాల్గొన్నారు.

బాధితులకు పరిహారం పంపిణీ



బాధితురాలికి డిపాజిట్ పత్రం అందజేస్తున్న జడ్జి గురునాథ్

తిరుపతి లీగల్: ప్రత్యేక లోక్ అదాలత్‌లో పరిష్కారమైన ఓ మోటారు వాహన ప్రమాద కేసులో రూ.50 లక్షల పరిహారాన్ని బుధవారం తిరుపతి మూడో అదనపు జిల్లా జడ్జి ఎం.గురునాథ్ అందజేశారు. ఓ ప్రమాదం కేసులో ఓ వ్యక్తి మృతి చెందడంతో అతని భార్య డి.రూప, ఆమె ముగ్గురు పిల్లలు కలిసి తిరుపతి కోర్టులో కేసు దాఖలు చేశారు. ప్రమాదానికి కారకుడైన వ్యక్తులతో పాటు నేషనల్ ఇన్సూరెన్స్ బీమా సంస్థను ప్రతివాదులుగా పేర్కొన్నారు. ఈ ఏడాది జూలై 22న తిరుపతి మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక లోక్ అదాలత్‌లో కేసు విచారణకు వచ్చింది. తిరుపతి మూడో అదనపు జిల్లా జడ్జి గురునాథ్ ఇరువైపులా న్యాయవాదులు పార్టీలతో చర్చించారు. బీమా కంపెనీ రూ.50 లక్షలు పరిహారం అందజేయడానికి ఒప్పుకుంది. దీంతో రూ.50 లక్షలను బీమా సంస్థ ఒక్కొక్కరి పేరున బ్యాంకులో డిపాజిట్ చేసింది. ఆ డిపాజిట్ పత్రాలను న్యాయమూర్తి ద్వారా బుధవారం బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ డివిజనల్ మేనేజర్, న్యాయవాదులు, బాధితులు పాల్గొన్నారు.

తిరుపతి అభివృద్ధికి సహకరించండి



మాట్లాడుతున్న నైనారు మధుబాల

తిరుపతి కల్చరల్: ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతి సర్వతోముఖాభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకారం అందించాలని జిల్లా గ్రంథాలయాల చైర్మన్ నైనారు మధుబాల విజ్ఞప్తి చేశారు. ఆమె బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. తిరుమల శ్రీవారి దర్శనానికి ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు తిరుపతి నుంచి రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. దీంతో తిరుపతి నగరంలో పారిశుద్ధ్య నిర్వహణకు కొద్దిపాటి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో టీటీడీ సహకరించి నిధులు విడుదల చేస్తే శ్రీవారి భక్తులు, యాత్రికులు, నగర ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడొచ్చన్నారు. ప్రస్తుతం తిరుపతి నగర పాలక సంస్థలో 1,107 మంది పారిశుద్ధ్య సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. మరో 1600 మంది పారిశుద్ధ్య సిబ్బంది అవసరమని తెలిపారు. 1987లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు టీటీడీ నిధులను తిరుపతి అభివృద్ధి కోసం వినియోగిస్తే మరో వాటికన్ సిటీగా తయారు చేయవచ్చని అభిప్రాయపడ్డారని గుర్తు చేశారు. కార్పొరేటర్ కుడి సుబ్రమణ్యం, 36వ డివిజన్ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు సురేష్ రాయల్, వేశాలమ్మ ఆలయ చైర్మన్ కొత్తపల్లి విజయకుమార్, వైఎస్సార్ సీపీ నేతలు కిషోర్ రాయల్, అరుణ రాయల్, నాగేంద్ర రాయల్ పాల్గొన్నారు.

తిరుపత్తూరులో తిరుపతి యువతి ఆత్మహత్య

వేలూరు: తిరుపత్తూరు జిల్లా ఏలగిరి కొండ పర్యాటక ప్రాంతానికి వచ్చిన తిరుపతికి చెందిన వివాహిత గదిలో ఆత్మహత్య చేసుకుంది. తిరుపతి ఎంఆర్‌పల్లికి చెందిన గణేష్ భార్య హేమ(23) నాట్య కళాకారిణి. ఆమె తన స్నేహితులతో కలిసి మంగళవారం సాయంత్రం ఏలగిరి కొండకు వచ్చారు. ఓ లాడ్జిలో హేమతో పాటు ఎనిమిది మంది యువతులు, ఇద్దరు పురుషులు గది తీసుకున్నారు. బుధవారం ఉదయం హేమ గదిలో ఉరి వేసుకుంది. గమనించిన స్నేహితులు ఆమెను కిందకు దించి వానియంబాడి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు ఆమె అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. జోలార్‌పేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జ్యోతిప్రకాష్‌కు మెరుగైన వైద్య సేవలు



జ్యోతిప్రకాష్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: తిరుపతి కో–ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ వేమూరి జ్యోతిప్రకాష్ తల్లి మంగళవారం మృతి చెందారు. దీంతో జ్యోతిప్రకాష్‌కి బీపీ ఎక్కువై స్పృహతప్పి పడిపోవడంతోతలకు తీవ్ర గాయమైంది. ఆయనను స్విమ్స్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి బుధవారం స్విమ్స్‌కు వెళ్లి జ్యోతిప్రకాష్‌ను పరామర్శించారు. అతనికి మెరుగైన వైద్య సేవలు అందించాలని స్విమ్స్ డైరెక్టర్‌ను ఆదేశించారు.

సీఎం కేశవులుకు చెవిరెడ్డి లక్ష్మి పరామర్శ

చంద్రగిరి: మాజీ ఎంపీటీసీ, వైఎస్సార్ సీపీ నాయకుడు సీఎం కేశవులు(బుజ్జి) కుటుంబాన్ని ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి బుధవారం పరామర్శించారు. సీఎం కేశవులు సతీమణి, శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయ పాలక మండలి సభ్యురాలు ఉష ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విష యం తెలిసిందే. ఈ క్రమంలో చెవిరెడ్డి సతీమణి లక్ష్మి చంద్రగిరి భారతీ నగర్‌లోని సీఎం కేశవులు నివాసానికి చేరుకున్నారు. ఉష చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం సీఎం కేశవులతో పాటు కుటుంబ సభ్యులను పరా మర్శించారు. అన్ని విధాలాగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఆమె వెంట జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డి, పార్టీ దక్షిణ మండల అధ్యక్షుడు అగరాల దేవారెడ్డి, చేగు గోవర్ధన్ గుప్త, ఈశ్వరమ్మ, సుబ్రమణ్యం, గీత, శ్రీను, కోలా మల్లి, నరేష్, త్రివేణి, శ్రీనివాస నిలయం సభ్యులు పాల్గొన్నారు.



సీఎం కేశవులు కుటుంబాన్ని పరామర్శిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

మోహిత్‌రెడ్డిని మీ బిడ్డగా ఆదరించండి

తిరుపతి రూరల్: తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజల సేవ కోసం వచ్చిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదరించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి అభ్యర్థించారు. ఆమె బుధవారం తిరుపతి రూరల్ మండలం పాతకాల్వ పంచాయతీలో గడప గడపకూ ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజలకు సేవ చేయాలన్న దృఢ సంకల్పం, జగనన్న సహకారంతో ప్రతి పల్లెలో అభివృద్ధి పనులకు నాంది పలికారన్నారు.



పాతకాల్వలో సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

భక్తిప్రపత్తులతో గోవింద కోటి

సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా ఇటీవల టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ప్రకటించిన గోవింద కోటి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. రామకోటి తరహాలో గోవింద కోటి రాసిన 25 ఏళ్ల లోపు వారి కుటుంబానికి తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తామని తెలిపారు. దీంతో గోవింద కోటి రాసేందుకు యువత ముందుకొచ్చారు. సంప్రదాయ వస్త్రధారణ, నుదుటన తిరునామం ధరించి, వినమ్రత, భక్తిశ్రద్ధలతో చిన్నారులు గోవింద కోటి రాస్తున్నారు.

– సాక్షి ఫోటో గ్రాఫర్, తిరుపతి



